01 page 11_01 page 11.qxd 10-05-2026 PM 10:23 Page 1

# సమ్మర్ స్కిల్ క్యాంప్.. పోస్టర్ విడుదల



**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డ, మే 10, ప్రభాతవార్తః**
ఆళ్లగడ్డ నియోజకవర్గ విద్యారు ్థల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భూమా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ స్కిల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్నామని ఎమె ్మల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. ఆదివారం తమ కార్యాలయంలో సమ్మర్ స్కిల్ క్యాంప్ పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులకు అబాకస్, కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, టైకా ్వండో, బ్యాట్మెంటన్ వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడ ఆధునిక ప్రపంచానికి తగ్గట్టు నైపుణ్యాలను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఈ సమ్మర్ స్కిల్ క్యాంప్‌ను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకునేలా మార్గనిర్దేశం చేయడమే భూమా ట్రస్ట్ లక్ష్యమన్నారు. ఈఅవకాశాన్ని నియోజకవర్గంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచా ్చరు.


# కర్నూలు | నంద్యాల వార్త

11 మే 2026 సోమవారం పేజీలు 4


## ఉర్దూ నేర్చుకొండి..
# ఇతరులకు నేర్పించండి




**నంద్యాల మే 10,ప్రభాతవార్తప్రతినిధి:**
ఉర్దూ బాషను నేర్చుకుని ఇతరులకు నేర్పించాలని రాష్ట్ర న్యాయ ముస్లీమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. అదివారము ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్‌షబ్లీ అద్యక్షతన స్థానిక టిడిపి కార్యాలయంలో మైనార్టిసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ఉర్దూ నేర్చుకునే అభ్యర్థులకు రండి ఉర్దూ నేర్చుకుందాం అనే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు, ఈసందర్బముగా మైనార్టి సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాష మన సంస్కృతిని ప్రతిబిస్తుందని అన్నారు. ఉర్దూ నేర్చుకున్న వారు ఇస్లామిక్ విషయాలను స్వయంగా చదివి తెలుసుకోగలరని చెప్పారు. వక్స్ బోర్డు ప్రవేశపెట్టిన తాలీమ్ హునర్ విద్యా కార్యక్రమం ద్వారా ముస్లీం విద్యార్థులు ప్రయోజనము పొందాలని పిలుపు నిచ్చారు. అనంతరము ఫరూక్ షబ్లీ మాట్లాడుతూ ఈ వేసవిలో రాష్ట్ర స్థాయిలో వివిద నగరాల్లో ఉర్దూ అకాడమీ తరుపునరండి ఉర్దూ నేర్చుకందాం పేరుతో ఉచితంగా ఉర్దూ నేర్చుకునే అవకాశాలు కల్పించబడ్డాయని తెలిపారు. ఇందులో బాగంగా నంద్యాల నగరంలో మౌలానా అబ్దుల్ కలాం అజాద్ ఫంక్షన్ హాల్ దగ్గర నబీ నగర్ మరియు కానాల అయ్యలూరు గాజులపల్లెల్లో రండి ఉర్దూ నేర్చకుందాం తరగతులు ఏర్పాటు చేయబడ్డాయిఅని తెలిపారు. ఈ సందర్బముగా హైదరాబాబులో మౌలానా అజాద్ నేషనల్ యూనివర్సిటీ స్థాపన మరియు కర్నూలుల్లో డాక్టరు అబ్దుల్‌హాక్ ఉర్దూయూనివర్సిటీ గురించి ప్రస్తావించారు. అలాగే చంద్రబాబు నాయుడు ఉర్దూ సేవలకు గాను అయనను మొహ్సిన్ ఎఉర్దూగా ఉర్దూ లోకం గుర్తు పెట్టుకుంటూందని తెలిపారు.

# పైసలిస్తేనే.. భూమి కొలతలు..!?

- అక్రమ వసూళ్లలో టాప్..
- సర్వే విభాగంలో ఓ అధికారి ఇష్టారాజ్యం..!

**ఆయన ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం సర్వే విభాగంలో ఓ అధికారి. ఆయనను చూస్తే ఎవరైనా సరే ఈయన అలా కనిపించడం లేదే అంటారు. ఆయన గురించి తెలిసినవారు...పనిచేయించుకున్నవారిని టచ్ చేస్తే అసలు సంగతి చెబుతారు. టిప్ టాప్ మెతక వైఖరితో ఉంటూ వసూళ్లలో టాప్ లేపేస్తున్నారు. పైసలిస్తేనే కొలత అన్న రీతిలో ఆయన వ్యవహారం సాగిస్తున్నారు. సెంటు స్థలం కొలత వేయాలన్నా వేలల్లో ముట్టచెప్పాల్సిందేనన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.**



• వివరాలు 2లో



**ఎమ్మిగనూరు క్రైం, మే 10 ప్రభాతవార్త :**
పైసలుంటేనే...? ఓ కనీసం రూ.వేలల్లో ముట్టచెప్పితేనే ఆయన కొల తకు వెళ్తారంట..? ఆ రేంజ్లో ఉన్న వాటికే తొలిప్రా ధాన్యం ఇస్తారనే ఆరోపణలు ఉన్నాయి. సెంటు స్థలం కొలత వేయాలన్నా కనీసం రూ.వేలకు పైగా అప్పగించాల్సిందేనట.దీనికితోడు ఎమ్మిగనూరు అర్బన్, రూరల్ ప్రాంతాలతో కూడా ఆయనే అధికారి కావడంతో డిమాండ్ కూడా బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన కొన్ని నెలల్లో ఆయన అక్రమ సంపాదన కూడా అంతకంతకూ పెరుగుతున్నట్లు సమాచారం.

**కార్యాలయంలో కనిపించడం అంతంతే..!**
ఈయన విధుల్లో చేరినప్పటి నుంచి కార్యాలయంలో కనిపిం చడం అంతంత మాత్రంగానే ఉంటోంది. నిత్యం ఆదాయ మున్న వాటికే ప్రాధాన్యం ఇస్తూ.. మిగిలిన వాటిని పట్టించుకోరని తెలుస్తోంది. ఎవరైనా కార్యాలయం వద్ద ఆ అధికారిని ప్రశ్నించినా పొంతనలేని మాటలతో సమాధానాన్ని దాటి వేస్తారని తెలిసింది. రీ సర్వే, కొలతకు ఆ గ్రామానికి.. ఈ గ్రామానికి వెళ్లాం అంటున్నట్లు తెలుస్తోంది. రూరల్ మండలం పరిధిలోని గ్రామాల్లో రీ సర్వే ప్రారం భమై దాదాపు రెండు కొన్ని నెలలు కావస్తోంది. ఆ అధికారి రీసర్వేకు వెళ్లిన దాఖలాలు చాలా తక్కువే

## ఎన్యూమరేటర్లకు ప్రజల సహకారం కీలకం

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 10, ప్రభాతవార్తః**
నగర పరిధిలో జనగణనలో భాగంగా తొలి విడతగా ఇంటిగణన చేపట్టడానికి ప్రజల వద్దకు వస్తున్న ఎన్యూమరేట్లకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. ఆదివారం ఆయన కింగ్ మార్కెట్, ఖండేరి వీధి ప్రాంతాల్లో ఇంటి గణన ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి జనగణన ఎంతో ముఖ్యమని రాబోయే పదేళ్ళకాలనిక సంక్షేమపథకాలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనకు ఇది ఎంతో అవసరం అన్నారు. నగర పరిధిలోని 911 మంది ఎన్యుమరేట్లు ఇంటిగణన నిర్వహిస్తున్నారని వారిని 151 మంది సూపర్‌వవైజర్లు పర్య వేక్షిస్తున్నారని తెలిపారు. మే 31 లోపు ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉందన్నారు. ఇళ్లవద్దకు ఎను ్యమరేటర్లు వచ్చినప్పుడు స్వీయ గణనలో పాల్గొన్న వారు ఎస ఈఐడి నంబరు ఇవ్వాలని, స్వీయ గణనలో పాల్గొనని వారు ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలు అందించాలన్నారు. ప్రజలందరు బాధ్యతతో సహకారం అందించాలని త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుద్దామని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి**
**- రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ : దేవనకొండ సీఐ వేణుగోపాల్**



**దేవనకొండ, మే 10, ప్రభాతవార్త;**
రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని దేవనకొండ సీఐ వేణుగోపాల్ అన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వసతులు నిల్..వసూళ్లు ఫుల్..!

**: వసతులు కల్పించడంలో అధికారులు విఫలం**

**రైతు ఇంటి ఆస్తిగా, కుటుంబ సభ్యుల్లా చూసుకునే పశువులుకి తగినంత మేత వేయలేక రైతుకి పూట గడవక, వలసలకు వెళ్లే పరిస్థితిలో పశువుల అమ్ముకోవడం తప్ప వేరే మార్గం లేదని సంతలోకి వస్తే .. సంతలో మాత్రం కనీస మోలిక వసతులకు నోచుకోవడం లేదు. మాటలు రాని మూగజీవాలు మండే ఎండలో దాహంతో నిలబడుతుంటే.. వాటి బాధను పట్టించుకునే వారు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు బతుకుకు అండగా నిలిచే పశువులుకు నీడ లేక, నీళ్లు లేక అల్లాడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**ఎమ్మిగనూరు టౌన్, మే 7 ప్రభాతవార్త:**
ప్రతి ఆదివారం జరిగే ఎమ్మిగనూరు పశువుల సంతకు కర్ణాటక, తెలంగాణ, కేరళ రాష్ట్రాల నుంచి వందలాది మంది రైతులు, వ్యాపారులు పశువులతో తరలివస్తున్నారు. కానీ ఇంత పెద్ద స్థాయిలో వ్యాపారం జరిగే ఈ సంతలో పశువులకు కనీస మోలిక వసతులు కూడా లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎద్దులకు తాగునీటి తొట్టెలు లేకపోవడంతో రైతులే దూరం నుంచి నీళ్లు తీసుకువచ్చి తాగించాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. కాంట్రాక్టర్లు జకాతుల పేరుతో కూడా అధిక వసూలు చేస్తున్నారు, ఇక్కడ సరైన నీటి సదుపాయలులేవు చాలామంది రైతులు పశువులకు ఇంటికి వెళ్లిన తర్వాతే నీళ్లు తాపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షెడ్లు లేకపోవడంతో మండే ఎండలో గంటల తరబడి పశువులు నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సంత నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నప్పటికీ, వారు కేవలం వసూళ్లపైనే దృష్టి పెట్టి జత పశువులకు రూ.200 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే వసతుల కల్పనను మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

• వివరాలు 2లో



## క్రమబద్ధీకరణతోనే..
# ఆస్తికి పూర్తి చట్టబద్ధత..!

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 10, ప్రభాతవార్తః**
అనధికార లేఅవుట్‌లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడం ద్వారా ఆస్తులకు పూర్తి చట్టబద్ధత లభిస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలకు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పిస్తు పెండింగ్ ధరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు ఎల్‌టిపిలతో కలిసి నిర్వహించిన ఎల్ఆర్ఎస్ మేళా ఆదివారంతో ముగిసింది. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో కమిషనర్ చల్లా ఓబులేసు ధరఖాస్తు ప్రక్రియను పూర్తిచేసుకున్న వారికి అ ్రప్రోవల్ ప్రొసిడింగ్స్ అందజేశారు. మేళా ద్వారా 110 మందికి అప్రూవల్ ప్రొసిడింగ్స్ జారీచేయగా రూ.98.56 లక్షల మేర ఫీజులు వసూలైనట్లు వెల్లడించారు. క్రమబద్దీకరణ చేయించుకోని ప్లాట్లపై భవిష్యత్తులో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం ఇకపై ప్రతి శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తు దారులు సంబందిత పత్రాలతో హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని కమిషనర్ సూచించారు.

# నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయం -ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**- నా రాజకీయ గురువు మాండ్ర శివానందరెడ్డి**

**నందికొట్కూరు,మే 10,ప్రభాతవార్త:**
నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయమని అందులో భాగంగానే అల్లూరులో అభివృద్ధి కోట్లాది రూపాయలతో నిర్మించిన పనులకు ప్రారంబోత్సవాలు చేసినట్లు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో రూ. 3.90 కోట్లతో నిర్మించిన 33/11 విధ్యుత్ కె.వి.సబ్‌స్టేషన్ ఉపకేంద్రాన్ని, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.16 లక్షలతో అంగన్వాడీ కేంద్రం-2, అలాగే ఎపిఐపి నిధులు రూ.7 లక్షలు, మండల పరిషత్ రూ.3 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం-3 ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు అల్లూరు గ్రామ అభివృద్ధి కొరకు రూ.4.89 కోట్లు వినియోగించడం జరిగిందని, అలాగే రూ.40 లక్షలతో అల్లూరు నుండి నందికొట్కూరు వరకు బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. గ్రామ ఊపంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఇన్‌లైన్ క్లోరినేషన్ కొరకు రూ.1.35 లక్షలతో కొత్త మోటారు కొనుగోలు చేశామని, మండల పరిషత్ నిధులతో కాలువలు, కల్వర్టులు రూ.10 లక్షలతో చేపట్టాన్నారు. కొన్ని ఏళ్ల క్రితం వేసిన పాత పైపులైను తీసివేసి కొత్తగా అల్లూరులో మొత్తం జేఐపైపులైన్ రూ.81 లు మరియు మండల పరిషత్ నిధులు రూ.16 లక్షలతో చేపట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగ 1.0 కింద రూ.72 లక్షలు ఖర్చు చేస్తూ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం 2005-06 సంవత్సరంలో అల్లూరు గ్రామ ప్రజలకు 81 మందికి ఐకేపి ఆధ్వర్యంలో గతంలో పొదుపు ఋణం ద్వారా కొనుగోలు చేసిన భూమికి సంభంధించి పట్టాలను ఎమ్మెల్యే ,టిడిపి నాయకులు మాండ్ర శివానందరెడ్డి బ్యాంకు రుణమును క్లియర్ చేసి సంభంధిత లబ్దిదారులకు ఎకరా దాదాపుగా రూ.15 లక్షల విలువ చేసే భూమికి సంభంధించిన పట్టాలను 81 మందికి అందజేశారు. నా రాజకీయ గురువు మాండ్ర శివానందరెడ్డి అని అయనతో కలిసి నియోజకవర్గం అభివృద్దిని పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అదికారి శర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల నాయకులు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆదోనిలో.. విషాదం


**: భర్త మద్యం అలవాటుతో మనస్తాపం.. మహిళ ఆత్మహత్య**

**ఆదోని క్రైమ్, మే10, ప్రభాతవార్త :**
ఆదోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సింహపురి కాలనీలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. పెద్దకడబూరు మండలం దొడ్డిమెకలపల్లి గ్రామానికి చెందిన లింగాయతి శైలజ (36), ఆలూరు మండలం చాగి గ్రామానికి చెందిన వీరేష్ ను సుమారు 16 సంవత్సరాల క్రితం వివాహం చేసుకుంది. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వీరేష్ మూడు సంవత్సరాల క్రితం ఆర్మీ ఉద్యోగం నుంచి రిటైర్ అయినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం,వీరేష్ కు మద్యం సేవించే అలవాటు ఉండేదని, ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ వివాదాలు జరుగుతుండేవని తెలిసింది. ఇదే అంశంపై శనివారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరిగింది. గొడవ అనంతరం తీవ్ర మనస్తాపానికి గురైన శైలజ ఇంట్లోనే చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న 2 ఆదోని టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది



# నల్లమలలో.. లారీ బోల్తా..!

**మహానంది, మే 10, ప్రభాతవార్తః**
నంద్యాల గిద్దలూరు రహదారిలోని మలుపు వద్ద ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడింది. ఆదివారం ఐరన్ కడ్డీలతో వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈసంఘటనతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. విషయం తెలుసుకున్న వెంటనే మహానంది గిద్దలూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.



# కార్మిక లోకం పై మోడీ సర్కార్ దాడి : సిఐటియు

**: లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిబంధనల కాపీల దగ్ధం..**




**ఆత్మకూరు, మే 10, ప్రభాతవార్త :** లేబర్ కోడ్లను అమలులోకి తీసుకవస్తూ కేంద్ర నిబంధనలను జారీచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్ లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల నిబంధనల కాపీలు దగ్ధం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుండి అమలులోకి తీసుకురావాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భావించినప్పటికీ నిబంధనలను ప్రకటించడానికి నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికలు పూర్తయ్యే వరకు మోసపూరితంగా వేచి చూసిందని, ఎన్నికల ఫలితాలు వెలువడిన నాలుగు రోజుల వ్యవధిలోనే వారు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. ఇది బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం మోసపూరితమైన వ్యవహార శైలిని బట్టబయలు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్లను అమలు చేయడానికి రాష్ట్రాల ముసాయిదా నిబంధనలు సిద్ధం చేయడానికి బిజెపి నేతృత్వంలోని రాష్ట్రాలు చాలా ఆత్రుతంగా ఎదురు చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం పదవి నుండి వైదొలుగుతున్న కేరళలో ఎల్డిఎఫ్ ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు నిరసిస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సదస్సు నిర్వహించిందన్నారు. ప్రత్యామ్నాయ చర్యలు సూచించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.గోపాల గౌడ నేతృత్వంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసిన కేంద్ర నిబంధనల ప్రకారం లేబర్ కోడ్లను అమలు చేయడానికి బదులుగా కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. సిఐటియు నాయకులు సుబ్బయ్య, రమణ, భాష, గణపతి, సత్యనారాయణ, రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# వసతులు నిల్..వసూళ్లు ఫుల్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నిబంధనల ప్రకారం పశువులకు షెడ్లు, తాగునీటి సదుపాయం, పారిశుధ్యం, భద్రత, పశువైద్య సేవలు కల్పించాల్సి ఉన్నా అవి ఎక్కడా కనిపించడం లేదని రైతులు మండిపడుతున్నారు. సంత ప్రాంగణంలో పరిశుభ్రత లేకపోవడంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. వర్షం పడితే బురద, ఎండకాలంలో దుమ్ముతో సంత ప్రాంగణం నరకాన్ని తలపిస్తోందని వ్యాపారులు వాపోతున్నారు. రైతులకు కూడా సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాగునీటి సదుపాయం లేకపోవడం, విశ్రాంతి తీసుకునేందుకు ప్రదేశాలు లేకపోవడం, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు గడ్డి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక స్థలాలు కూడా లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పశువులకు వైద్యం అందించేందుకు వెటర్నరీ సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇంతటి సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. "పశువులు మాట్లాడలేవు.. అందుకే వాటి బాధ ఎవరికీ కనిపించడం లేదు" అంటూ రైతులు భావోద్వేగానికి గురవుతున్నారు. పశువులు ఎండలో అలమటిస్తుంటే అధికారులు మాత్రం ఏసీ గదుల్లో కూర్చొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ప్రతి వారం లక్షల రూపాయల వసూళ్లు జరుగుతున్నప్పటికీ ఆ డబ్బు సౌకర్యాల కల్పనకు ఎందుకు వినియోగించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పశువులకు నీడ, నీళ్లు, పశువైద్య సేవలు, రైతులకు తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు...**మా దగ్గర డబ్బులు తీసుకుంటారు.. కానీ ఎద్దులకు నీళ్లు లేవు.. – నరసింహ, రైతు మురవని :** మా దగ్గర డబ్బులు తీసుకున్నంతవరకు గేటు లోపలికి పోనివ్వరు. కానీ పశువులకు కనీసం నీళ్లు కూడా ఉండవు. ఎండలో పశువులు అలమటిస్తున్నాయి. వసూలు చేస్తున్న డబ్బులకు కాంట్రాక్టర్లు న్యాయం చేయాలి అని రైతు నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు...



**వసతులు కల్పించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.. – రంగన్న, సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి :** పశువుల సంతలో జకాత్ పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. కానీ కనీస వసతులు కల్పించడంలో టెండర్ దారులు పూర్తిగా విఫలమయ్యారు. పశువులకు నీళ్లు, షెడ్లు, రైతులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. ఇవన్నీ తెలిసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న హెచ్చరించారు.



# పైసలిస్తేనే.. భూమి కొలతలు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** అన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాల్టీ పరిధిలో కొలతలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక్కడ పెద్దమొత్తంలో ముడుపులు వస్తుండటంతో ఇక్కడి వాటికే తొలి ప్రాధాన్యం ఇస్తున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఉద్యోగులపట్ల దురుసు ప్రవర్తన..!**

ఇదిలా ఉండగా ఆయన తన కంటే కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. సమావేశాల్లో, టెలీకాన్ఫరెన్స్లో ఇష్టారాజ్యంగా మాట్లాడినట్లు సమాచారం. నోటికి ఏదొస్తే అది అనేస్తారని, ఆడ... మగ అన్న తేడా కూడా లేకుండా అసభ్య పదజాలంతో దూషి స్తారని బాధిత వర్గాలు వాపోతున్నాయి. ఒక సందర్భంలో ఓ మహిళా ఉద్యోగి ఆ అధికారికి గట్టిగానే సమాధానం ఇచ్చినట్లు ఆయా వర్గాల సమాచారం. అయినా ఆయనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని తెలుస్తోంది.

**ఎవరూ ఫిర్యాదు చేయలేదు.. (శ్రీనివాసులు తహసీల్దార్ ఎమ్మిగనూరు) :**

సర్వేయర్ గురించి ఎవరూ ఎలాంటి ఫిర్యాదులు చేయలేదు. కిందిస్థాయి ఉద్యోగులు ఫిర్యాదు చేయలేదు. సర్వే విషయంలో మండలంతోపాటు, అర్బన్ మండలం, మున్సి పాలీలకు ఆ అధికారే ఉండటంతో కొంత సమస్యలు వచ్చి ఉండవచ్చు. అన్నింటిని సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటాం..

# మాలల ఆశాజ్యోతి.. పీవీ రావు..!

**: మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి..**





**బనగానపల్లె, మే 10, ప్రభాతవార్త :** మాల జాతి హక్కుల సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన పీవీ రావు మాలల ఆశాజ్యోతి అని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి అన్నారు. పీవీ రావు 78వ జయంతి సందర్భంగా ఆదివారం బనగానపల్లె పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ, 1952లో తూర్పుగోదావరి జిల్లా మార్టూరులో పీవీ రావు జన్మించారని తెలిపారు. వృత్తిరీత్యా ఐఏఎస్ అధికారి అయినప్పటికీ, మాల జాతి హక్కుల కోసం తన ఉద్యోగాన్నే త్యజించి ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. మాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహోన్నత పోరాట యోధుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. చివరి శ్వాస వరకు మాల జాతి అభ్యున్నతి కోసం కృషి చేసి త్యాగం చేసిన మహానుభావుడని అన్నారు. పీవీ రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, జిల్లా కార్యదర్శి కె. శివుడు, మాల మహానాడు మండల అధ్యక్షుడు కొత్తపేట నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తాం..

**: ఏఓ అక్బర్ బాషా**

**వెల్దుర్తి, మే10, ప్రభాతవార్త :** రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని ఏఓ అక్బర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ రాయితీపై పిచికారి యంత్రాలు, ట్రాక్టర్లు, పనిముట్లు అయిన రోటావేటర్లు, విత్తనగొర్రులు, మడకలు, గుంటుకలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు, మహిళా మరియు శీది శీగి రైతులకు 50 మరియు ఇతర రైతులకు 40 రాయితీపై వ్యవసాయ పనిముట్లు లబ్ది పొంద నున్నారన్నారు..వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించాలని రైతులను కోరడం జరిగింది. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్ ఆధార్ కార్డు బ్యాంక్అకౌంట్ పాస్ బుక్ మరియు ఆధార్ తో అనుసంధానమైన చరవాణి నెంబరు సమర్పించవలసి ఉంటుంది

# నేషనల్ డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి..




**కర్నూలు సీటీ, మే 10, ప్రభాతవార్త :** నోయిడాలో కార్మికులపై జరిగిన నిర్బంధ కాండను వ్యతిరేకిస్తూ ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగ నేషనల్ డిమాండ్స్ డే నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని నేషనల్ డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. డి. అంజిబాబు కార్మికులకు పిలుపునిచ్చారు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మునియప్ప అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో కేంద్ర కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బతకన్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లెనిన్ బాబు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీ చుట్టుపక్కల ప్రాంతాలైన ఫరీదాబాద్ గురుగావ్ నోయిడా ప్రాంతాలలో కార్మికులు ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రోడ్లపైకి రావడం జరిగిందని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని పనిగంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న కార్మికులపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం లాఠీచార్జి చేయడం అరెస్టు చేయడం జరిగిందని దీనికి నిరసనగా కార్మిక వర్గం తిరుగుబాటు చేయడం జరిగిందని అన్నారు కార్మికులపై జరిగిన దమనకాండను కేంద్ర కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు ఒకవైపు కార్మికులు పనిగంటలు తగ్గించాలని కనీస వేతనాలు అమలు చేయాలని ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మే 9వ తేదీ నుండి లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తున్నట్లుగా ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు. 12వ తేదీన జరిగే జాతీయ నిర్బంధకాండ వ్యతిరేక దినంగా నేషనల్ డిమాండ్స్ డే ను పాటిస్తూ అధిక సంఖ్యలో కార్మికులు కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ న్యూ సిటీ కార్యదర్శి నరసింహులు ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

# గొడవలకు యువత దూరంగా ఉండాలి

## - సీఐ చంద్రబాబు

**గోనెగండ్ల, మే 10, ప్రభాతవార్త :** ప్రజలు ఫ్యాక్షన్ గొడవలకు యువత దూరంగా ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువులు చదివించుకోవాలని గోనెగండ్ల సీఐ చంద్రబాబు గోనెగండ్ల ప్రజలను కోరారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రజలకు పోలీసు చట్టాలు,కోర్టు న్యాయం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణా ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో సీఐ పర్యటించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొంత మంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు.వారి మాటలు నమ్మరాదన్నారు.గ్రామాలాలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మాదృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు అడ్రస్ గోప్యంగా ఉంచుతామన్నారు.ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నపడరాదన్నారు.ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వరల్డ్ లూపస్ డే సందర్భంగా.. అవగాహన

**: మెడికవర్ హాస్పిటల్స్‌లో లూపస్ వ్యాధిపై ప్రత్యేక చర్చ**



**కర్నూల్ హాస్పిటల్, మే 10, ప్రభాతవార్త :** కర్నూలులోని మెడికవర్ హాస్పిటల్స్‌లో లూపస్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో ఈ వ్యాధిపై సరైన అవగాహన కల్పించడం, ప్రారంభ దశలోనే గుర్తించే అవసరాన్ని వివరించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రుమటాలజిస్ట్ డా. సృజన పాల్గొని లూపస్ వ్యాధి లక్షణాలు, కారణాలు మరియు చికిత్స విధానాలపై వివరించారు. "మేక్ లూపస్ విజిబుల్" అనే ఈ ఏడాది థీమ్‌కు అనుగుణంగా సమాజంలో కనిపించని వ్యాధులపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కీళ్ల నొప్పులు, అలసట, జుట్టు రాలడం, చర్మంపై మచ్చలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. సృజన సూచించారు. కార్యక్రమంలో పేషెంట్లు అడిగిన సందేహాలకు వైద్యులు సమాధానాలు ఇస్తూ అవగాహన కల్పించగా, ఆసుపత్రి హెడ్ మహేశ్వర్ రెడ్డి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ పై వినతులను స్వీకరణ

**– ప్రత్యేక అధికారిగా డెడికెటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిత్ర**

**– 16న కర్నూలు సునయన ఆడిటోరియంలో..**

**గోనెగండ్ల, మే 10, ప్రభాతవార్త :** వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ ఏ ప్రాంతాలలో కల్పించాలి బీసీలు ఎక్కడ వెనకపడిపోయార.ఆ గ్రామీణ ప్రాంతాల పై అవగాహన ఉన్న వ్యక్తులు డెడికెటెడ్ కమిషన్‌కు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో ఇవా ్వలని జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారులు కోరుతున్నారు.అందులో బాగంగా జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి ప్రసూనా,ఎమ్మిగనూరు ఏబీసీడబ్ల్యూవో శ్రీనివాసులు ఆదేశాల మేరకు గోనెగండ్ల బీసీ బాలికల హస్టల్ వార్డెన్ శిరీషా మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు గాను ఈనెల 16న డెడికెటెడ్ కమిషన్ ఛైర్మన్ రిటైర్డు ఐఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిత్ర కర్నూలులో పర్యటించనున్నారు.అలాగే ఉదయం 10 గంటలకు సునయన ఆడిటోరియంలో బీసీ స్థితి గతులు రిజర్వేషన్‌ల పై అవగాహన కలిగిన వారు కమిషన్ ఛైర్మన్‌కు ఆధారాలతో వినతి పత్రాలను ఇవ్వవచ్చునని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని బీసీ సంఘాల నాయకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత ప్రత్యేక శిక్షణ కార్యక్రమం..



**ఎమ్మిగనూరు టౌన్, మే 10, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉన్నత విద్యా అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రత్యేక విద్యా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ మైనారిటీ నాయకులు తెలిపారు. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థులకు ఉచిత ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం మరియు విద్యా సహాయం అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి సబ్జెక్టుల్లో ప్రతిభ చూపిన సుమారు 250 మంది విద్యార్థులకు నిపుణులచే ప్రత్యేక కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం రాష్ట్రంలో ఆదర్శప్రాయంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల విద్యా, సామాజిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తు ఫారములను ఈ నెల 12వ తేదీలోపు సమర్పించాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 17న కర్నూలు కేంద్రంలో ప్రత్యేక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు, సలహాదారులు, నియోజకవర్గ నాయకత్వానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు అధ్యక్షులు సాబీర్, కె.ఎస్. హుస్సేన్ సాబ్, టీడీపీ క్లస్టర్ కో కన్వీనర్ తురేకల్ నజీర్, వార్డు ఇన్‌చార్జులు, యూనిట్ లీడర్లు పాల్గొన్నారు.

# చికిత్సల నుంచి కోలుకోలేక మహిళ మృతి..!

**దేవనకొండ, మే 10, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నేకల్ గ్రామంలో మతి స్థిమితం లేని ఉప్పర మహేశ్వరి(30) అనే మహిళ ఈనెల 9వ తేదీన పెట్రోల్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన తల్లి ఉప్పర పార్వతమ్మ వెంటనే మంటలను ఆర్పి వేసి ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్సల నుంచి కోలుకోలేక ఆదివారం మృతిచెందింది. మృతురాలి తల్లి పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొంతకాలం క్రితం మొక్కజొన్న పొలంలో మొక్కజొన్న కోసేందుకు కూలీ పనికి వెళ్లి కింద పడింది. ఈ ప్రమాదంలో ఆమె కుడిచేయికి గాయం కావడంతో ఆ నొప్పిని భరించలేకపోయింది. ఆ నొప్పిని తాళలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మృతురాలి తల్లి పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవనకొండ సీఐ వేణుగోపాల్ తెలిపారు.

# బీసీ అవగాహన సదస్సు జయప్రదం చేయండి

**పత్తికొండ, మే 10, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన బీసీ స్థితిగతులు, రిజర్వేషన్లపై కర్నూలు జరిగే బీసి స్తానిక సంస్తల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల అభ్యంతరాలపై జరిగే అవగాహన సదస్సును జయప్రదం చేయాలని బీసీ సంక్షేమశాఖ అధికారి మాదప్ప ఓ ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాలో బీసీ కమీషనర్ వారికి స్తానిక సంస్థలు ఎన్నికలు రిజర్వేషన్లపై ఏమైన అభ్యంతరాలు ఉంటే కమీషనర్‌కు తెలియజేయాలని ఆయన తెలిపారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి

**- సిఐటియూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న**




**ఆదోనిలీగల్, మే 10, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పక్కాగా అమలు చేయాలని సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, సహాయ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు నేతప్ప డిమాండ్ చేశారు. ఆదివారం వారు ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారిలో లేబర్ కోడ్‌లకు సంబంధించిన జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం పోరాటాల ద్వారా సాధించిన 8 గంటలపని విధానాన్ని ఇప్పుడు మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తూ 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల వరకు పెంచడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. దీనివల్ల కార్మిక ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో స్వతంత్ర్య పోరాటం తర్వాత 8 గంటల పని విధానాన్ని మన రాజ్యాంగంలో 29 రకాల కార్మిక చట్టాలు ఉన్నాయని, ఈ చట్టాలు ఉండడం వల్ల కార్మికులకు ఇప్పుడున్న పరిస్థితుల్లో యజమానుల నుంచి ప్రభుత్వాల నుంచి కొద్దిగా గొప్ప అమలయ్యే అవకాశం కార్మికులకు ఉండేదని, ఇప్పుడు కొత్త 4 లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. యజమానులకు, పెట్టుబడిదారులకు ఉపయోగ పడుతుందన్నారు. అలాగే కార్మికులకు సంక్షేమ పథకాలు గానీ, ఇన్సూరెన్స్, పీఎఫ్ సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోకేష్, ఆంజనేయ, రామంజి, వీరేష్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆంధోళనలు




**నందికొట్కూరు, మే 10, ప్రభాతవార్త:** రైతులపై ఎరువుల భారం, కార్మిక హక్కులను హరిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీవిధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని సిపిఎం నాయకులు తెలిపారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వర్‌రావు, టి.గోపాలకృష్ణ, సి.నాగన్న మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు ముగిసిన వెంటనే రైతులపై ఎరువుల ధరలను 125 నుండి 300 వరకు బస్తాపైన పెంచడం జరిగిందని వారు ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయరంగం సంక్షభంలో ఉందని ఇలాంటి సమయంలో అతివృష్టి అనావృషి5 కారణంగా రైతులు అరకొర పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు అప్పులలో కూరుకుపోయారని వారు తెలిపారు. రైతులను ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేసి కార్పోరేట్ ప్రయోజనాల కోసం పాలక ప్రభుత్వాలుపని చేస్తున్నాయని వారు ఆరోపించారు. కార్మీక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మీక వర్గాన్ని బానిసలుగా మార్చారని వారు విమర్శించారు. రైతులను, కార్మీకులను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆంధోళనలు చేపడుతామని వారు పేర్కొన్నారు.

# జిల్లా కేంద్రం నడిబొడ్డులో నిర్లక్ష్యానికి గురైన ఉద్యానవనం

**- ప్రజలకు ఉపయోగకరంగా లేక చెత్త కుప్పలా పార్కు.**




**నంద్యాల హాస్పటల్, మే 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నడిబొడ్డున నిర్లక్ష్యానికి ఉద్యానవనం గురైన పట్టించుకునే నాదేడే లేదని, ప్రభుత్వ కార్యాలయాల మధ్య ముళ్ల పొదల రాజ్యంగా మారింది. అందులో ప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కు చెత్త కుప్పలను తలదన్నే రీతిలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానవనంలో రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజలు స్వచ్ఛమైన వాతావరణంలో కాసేపు సేద తీరేందుకు వస్తుంటారు. అయితే ఇటీవలే ఆ ఉద్యానవనం ముళ్ళ పొదలు, చెత్త చెదారంతో ధుర్గంధం వెదజల్లడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పట్టణ అభివృద్ధి, స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర అంటు అధికారులు పాలకులు పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తున్న వారిపై ప్రజలు మండిపడుతున్నారని, ఉద్యానవనం చెత్తకుప్పలా మారిన పట్టించుకోని అధికారులు తీరును ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి చెత్త కుప్పలా మారిన ఉద్యానవనం పూర్తి స్తాయిలో ప్రజలకు ఉపయోగపడేలా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

# ముగిసిన మాధవస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ఆస్పరి, మే 10, ప్రభాతవార్త:** మండల పరిదిలోని శంకరబండ గ్రామంలో వెలసిన శ్రీమాధవస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త బి.హరిసర్వోత్తమరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ ఈవో గురురెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా మాధవస్వామి ధ్వజ స్థంభం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహించారు అదే విధంగా గ్రామంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం 41 రోజులు పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నూతన ఆలయాన్ని నిర్మించి స్వాములను ప్రతిష్ట చేయడంతో గ్రామంలో చాల సంభరం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పెద్దలు, భక్తుల సహకారంతో విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేంద్రరెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, నైటరు రామదాసు, లింగన్న, బాస్కర్‌రెడ్డి, శంకర్, రాఘవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పి.వి.రావు జయంతి వేడుకలు




**నందికొట్కూరు, మే 10, ప్రభాతవార్త:** మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పి.వి.రావు 74వ జయంతి వేడుకలను మాల మహానాడు తాలుకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో పి.వి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు దళితులు కలిసి ఉండాలని కోరుకున్న మహా నాయకుడు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కాపాడానికి తన ప్రాణాలను పణంగా పెట్టిన నాయకుడు పి.వి.రావు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు నల్లమల పుల్లన్న, పాలమర్రి నాగరాజు, తాటిపాటి అయ్యన్న, గుంపుల శ్రీనువాసులు, ఆరే రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ చూడటం కన్నా.. పుస్తకం చదవడం మిన్న..

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 10, ప్రభాతవార్త :** సెల్‌ఫోన్ చూడటం కన్నా - పుస్తకం చదవడం మిన్న అనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అనా న్నరు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరమలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం సెల్‌ఫోన్ వాడటం వలన సర్వేంద్రియాలు దెబ్బతింటాయన్నారు. సెల్‌ఫోన్ వినియోగించేసమయాన్ని పుస్తకాలు చదువుకోవడానికి ఉపయోగిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులకు 'కలిసివుంటే కలదుసుఖం "అనే కథను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్ క్రికెట్‌ఆటలు ఆడుకున్నారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మజ్జిగ ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# బొందిమాడుగులలో చెత్తతో నిండిన కాలువలు..రోడ్డుపై ప్రవహిస్తున్న మరుగు..

**తుగ్గలి, మే 10, ప్రభాతవార్త:** అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తూ సామాన్యుల ప్రాణాలు ఎలా గాలిలో కలుస్తాయో చెప్పడానికి బొందిమాడుగుల గ్రామంలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం అని స్తానిక ప్రజలు అంటున్నారు. డ్రైనేజీ కాలువలను పట్టించుకోని పంచాయితీ అదికారుల నిర్లక్ష్యం వలన ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్తానికులు తెలిపారు. బొంది మాడులలోని శివశంకర్ షాపు వద్ద కాలువలు చెత్త చెదారంతో పూర్తిగా పూడుకుపోయాయి. మురుగు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే ప్రవహిస్తుండంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఆదివారం ఈ బురద నీటిలో ప్రయాణిస్తున్న ఒక ఒక్కసారిగా స్కిడ్ అయింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు కింద పడగా ఒకరికి కాలు విరగగా మరోకరికి చేయి విరిగిందని స్తానికులు తెలిపారు. కాలువలు శుభ్రం చేయాలని అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన స్తానిక యంత్రాంగం పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. కేవలం వసూళ్ళపై ఉన్న శ్రద్ద ప్రజల ఆరోగ్యం మరియు భద్రతపై అధికారులకు భాధ్యత లేదా అని దుయ్యబడుతున్నారు. వెంటనే అధికారులు స్పంధించి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న పంచాయితీ అధికారులపై తగు చర్యలు తీసుకొని డ్రైనేజీ లో పూడిక తీయించి సమస్యను పరిష్కారించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# నంద్యాల కీర్తి కిరిటంలో మరో మైలురాయి

**నంద్యాల టౌన్, మే 10, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా హాకీరంగానికి మరో అరుదైన గౌరవము దక్కింది. జిల్లాకు చెందిన యువ హాకీ క్రీడాకారిని రామనాదుల జెరూషాక్రిస్టియాన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనంద్యాల ఖ్యాతిని మరింత ఎత్తుకు తీసుకుని వెళ్లారు. నంద్యాల పట్టణానికి చెందిన సంజీవరాజు అరుణ కుమారి దంపతుల కుమార్తె అయిన జెరూషాక్రిస్టియాన బాలికల అండర్17 సబ్ జూనియర్ జాతీయ స్థాయి హాకీ పోటీలలో అంధ్రప్రదేశ్ తరుపున ్రాతినిద్యం వహించనుంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలె ఈ నెల 23న తేది నుండి రాజదాని డిల్లీలో నిర్వహించనున్నారు. జెరూషా ఎంపిక విషయాన్నిహాకీ అంధ్రప్రదేశ్ అద్యక్షులు చాణిక్యరాజు, నంద్యాల జిల్లా హాకీ అసోషియేషన్ కార్యదర్శి సునీల్ ముత్యం అదికారికంగా వెల్లడించారు.

# అటోనగరు భూ సమస్యలపై నేడు కలెక్టరు యస్‌పిని కలువనున్న భూమా



**నంద్యాల, మే 10, ప్రభాతవార్తప్రతినిధి :** స్వర్గీయ తన పినతండ్రి,తన హయాములో అటోనగరు వాసుల కష్టాలను గుర్తించి కొన్ని ఎకరాలు ఇళ్ల స్థలాలకు ఇచ్చిన భూ సమస్యలపై మాజీ యంయల్‌ఏ భూమా బ్రహ్మానందరెడ్డి జిల్లా కలెక్టకు రాజకుమారి,జిల్లాయస్‌పి సునీల్ షేరాన్‌ను నేడు కలువనున్నారు. నంద్యాల జిల్లా కేంద్రము అయినప్పటి నుండి అటో నగరులో నిత్యము వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అక్కడనిజమైన లబ్దిదారులకు పేదవారికి న్యాయం జరుగడం లేదని తెలుసుకున్న భూమా నేడు జిల్లా కలెక్టరు యస్‌పిలను కలిసి సమస్యలకు పరిస్కారము చూపించాలని కోరనున్నారు. గతంలో తన పినతండ్రి భూమా నాగిరెడ్డి తాను యంయల్‌ఏ ఉన్న సమయంలోనే అటో నగరువాసులకు ఇళ్ల స్థలాల కోసం భూములు కేటాయించారు. అయితే నేడు అభూములు స్థలాలు నిజమైన వారికి అందడము లేదని నిత్యము వివాదము రేపుతున్నాయి. అలాగే ఆటో నగరు కాలని వారికి ఇవ్వకుండ ఇతరులకుఇస్తున్నారనే వాదనలు ఉన్నాయి కొనేళ్లుగా ఈ సమస్యకు పరిష్కారం కాక పోవడముతో తాను రంగ ప్రవేశము చేనున్నానని చెప్పారు.


# ముస్లీంలందరు అల్లా బాటలోనే నడవాలి





**రుద్రవరం, మే 10, ప్రభాతవార్త:** ముస్లీంలందరు అల్లా బాటలోనే నడవాలని ముస్లీం ఆళ్లగడ్డ మత గురువు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన హిజ్తీమా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముస్లీంల ఆళ్లగడ్డ మతగురువు మాట్లాడుతూ మండలంలోని ఆళ్లగడ్డ, నంద్యాల, శిరివెళ్ల పలు గ్రామాల నుండి ముస్లీంలు అధికసంఖ్యలో ఈ హిజ్తీమా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. అలాగే ముసీంలందరు ఏకతాటిపై నడుచుకొని బీద, బిక్కలకు ముస్లీం సంఘం తరుపు నుండి కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ఈ హిజ్తీమా కార్యక్రమానికి ముస్లీం సోదరులు అధికసంఖ్యలో హాజరై అల్లా ఆశీస్సులు పొందారు. అలాగే ఒకరినొకరు అలింగనం చేసుకొని సంతోష పరశితులయ్యారు. అలాగే కుల మతాలకతీతంగా ముస్లీం సోదరులు ఇతరుల పట్ల మంచి స్నేహభావం కలిగి ఉండాలన్నారు. ప్రతి ముస్లీం సోదరుడు మూడు పుటల నమాజ్‌కు వెళ్లి ఆ అల్లా కృపను పొందాలన్నారు. ఈహిజ్తీమా కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో తాలీం-ఏ-హునర్ కార్యక్రమం




**వెలుగోడు, మే 10, ప్రభాతవార్త:** భారతదేశచరిత్రలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో అమలులోకి తీసుకొచ్చిన తాలీమ్ ఏ హునర్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పంధన లభించిందనిశ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి అన్నారు. ఆదివారం ఈ కార్యక్రమానికి సంభంధించిన గోడ పత్రికలను పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పేద ముస్లీం విద్యార్థులుకూడా డాక్టర్, ఇంజనీర్, సైంటిస్టులు కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రారంభించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల్లో 5 వేలకు పైగా దరఖాస్తులు రావడం విశేషం అన్నారు. దరఖాస్తుకు మే నెల 12వ తేదీ వరకే ఉందని కావున విద్యార్థులు త్వరపడాలన్నారు. ప్రతిభావంతులైన ముస్లీం విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా రెసిడెన్సియల్ కార్పోరేట్ ఇంటర్మీడియెట్ విద్యతో పాటు ఐఐటి-జేఈఈ, నీట్ మరియు ఎంసెట్ కోచింగ్ అంధించే కార్యక్రమాన్ని అందరే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం,డి,ఫరూక్ సహాకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్ ద్వారా పూర్తిగా మెరిట్ ఆధారంగా 250 మంది విద్యార్థులను ఎంపిక చేయడం చేస్తారని ఆయన తెలిపారు. ఇందులో బాలికలకు 33 శ్రాతం రిజర్వేషన్ కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూర్‌బేగ్, అబ్దుల్ కలాం, మోమిన రసూల్, హిదాయత్‌ఆలీఖాన్, ఇంతియాజ్, హాఫీజ్, అమీర్ హాంజ తదితరలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో విరిగిన సీట్లతో అవస్థలు



**కొత్తపల్లి, మే 10, ప్రభాతవార్త:** ఆత్మకూరు నుండి సంగమేశ్వరం వెళ్లె బస్సులో సీట్లు విరిగిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉదయం సాయంత్రం మాత్రమే బస్సు సర్వీసు నడపడంతో సుమారు 15 గ్రామాల ప్రజలు బస్సులో ప్రయాణం చేయాల్సి వసో ్తంది. దాంతో నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. కనీసం నిలబడేందుకు కూడ స్థలం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు అవేదన చెందుతున్నారు. బస్సు చివరి సీట్లులో ఒకసీటు విరిగిపోయింది. మరో పెద్దసీటు లేకుండా ఖాళీగా ఉంచారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులో కొత్తసీట్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

04 page 11_04 page 11.qxd 10-05-2026 PM 10:24 Page 1



# మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని పరామర్శించిన బుట్టా రేణుక..

**ఎమ్మిగనూరు టౌన్,మే 10,ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు చెన్నకేశవరెడ్డి గారిని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక ఆదివారం మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంజీ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన బుట్టా రేణుక ,బుట్టా శివ నీలకంఠ ఇద్దరు కలిసి చెన్నకేశవరెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో శస్త్రచికిత్స చేయించుకున్న చెన్నకేశవరెడ్డి ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బుట్టా రేణుక ప్రత్యేకంగా ఆయన నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులు సూచించిన జాగ్రత్తలను పాటిస్తూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన చెన్నకేశవరెడ్డి గారు ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజలతో సన్నిహిత



సంబంధాలు కొనసాగిస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్య చురుకుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ సందర్భంగా చెన్నకేశవరెడ్డి గారు కూడా బుట్టా రేణుక గారితో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడుతోందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. తన ఆరోగ్యం గురించి తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్.బసిరెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు కూడా చెన్నకేశవరెడ్డి గారి ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించారు.

# అదుపుతప్పి కారు బోల్తా..!



**- భక్తులకు స్వల్ప గాయాలు**
**- కేసు నమోదు ఏచసిన పోలీసులు**

**మంత్రాలయం, మే 10, ప్రభాతవార్త;**
మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిలకలడోణ గ్రామ సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపుతప్పి బోల్తా పడగా అదృష్టవశాత్తు భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ పట్టణానికి చెందిన బసవరాజు, ఇంద్రన్న, చాముండేశ్వరి, బసవరాజప్ప, హారిక, సాతు అనే కుటుంబ సభ్యులు మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కారులో బయలుదేరారు. అయితే చిలకలడోణ వద్ద వస్తుండగా ఒక్కసారిగా కారు అదుపుతప్పి పొలంలో పడింది. ఇందులో ఉన్న భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని మెరుగైన వైద్య నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ దస్తగిరిబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలన చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఘనంగా యోగినీ హేమా రెడ్డి మల్లమ్మ జయంతి వేడుకలు..!



**ఆదోని, మే10, ప్రభాతవార్త ప్రతినిధి;**
ఘనంగా యోగిని హేమా రెడ్డి మల్లమ్మ జయంతి వేడుకలను పెద్దహరివానం గ్రామంలో హేమా రెడ్డి మల్లమ్మ భక్త బృందం పెద్దల సమక్షంలో నిర్వహించారు . ఈ మేరకు వారు మాట్లాడుతూ శ్రీశైలం మల్లికార్జున స్వామికి అత్యంత ప్రియశిష్యురాలు అయినటువంటి మల్లమ్మ మా కులం లో పుట్టడం మేము చేసుకున్న అదృష్టమన్నారు. ఈ సందర్భంగా యోగిని హేమా రెడ్డి మల్లమ్మ చిత్ర పటాన్ని పెద్దహరివనం గ్రామంలో ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి ఆమె చరిత్ర ను గ్రామప్రజలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి, రంగనాథ్ రెడ్డి, , హుచ్చారెడ్డి ,విశ్వనాథ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి, రాఘవరెడ్డి ,తిమ్మారెడ్డి ,నారాయణరెడ్డి, లింగారెడ్డి ,ఆదిశేషరెడ్డి , మల్లికార్జున రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ఉదయం 9.30 గంటలకే నగరపాలకలో పీజీఆర్ఎస్

**కర్నూలు మున్సిపల్, మే 10, ప్రభాతవార్తః**



కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఉదయం సోమవారం ఉదయం 9.30 గంటలకే స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని ఇకపై ఈకార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చున్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//.మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

# అప్పుల బాధతో యువ మెకానిక్ ఆత్మహత్య..!

**కొత్తపల్లి, మే 10, ప్రభాతవార్తః**



అప్పుల బాధ తట్టుకోలేక ఓ యువకుడు బలవరా ్మణానికి పాల్పడిన ఘటన కొత్తపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు దుద్యాల గ్రామానికి రాజమూరి నాగశేషుడు కుమారుడు రాజమూరి పుల్లయ్య అలియాస్ ప్రవీణ్ (23) ఇంటర్ వరకు చదువుకొని గత ఐదుసంవత ్సరాలు ఆత్మకూరు పట్టణంలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న కుటుంబాన్ని అదుకుంటున్నారు. నెలకు రూ.10 వేల జీతం వస్తున్నప ్పటికి అటు ఇంటి ఖర్చులు, తను చేసిన అప్పులు తీర్చలేక ప్రవీణ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అప్పుల విషయమై గతంలో తల్లిదండ్రుల వద్ద అవేదన వ్యక్తం చేయగా వారు ధైర ్యం చెప్పి త్వరలోనే తీర్చేద్దామని నచ్చచెప్పారు. కాగ శనివారం రాత్రి పనిముగించుకొని ఇంటికి వచ్చిన ప్రవీణ్ కుటుంబ సభ్యులతో భోజనం చేసి నిద్రించారు. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో తండ్రి నాగశేషుడు లేచిచూడగా ప్రవీణ్ ఇంట్లో ఉరివేసుకొని విగతజీవిగా కనిపించారు. మృతుడి తండ్రి నాగశేషులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి ఎస్ఐ ఆర్ జయశేఖర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైలు కింద పడి మహిళ మృతి

**మహానంది, మే 10, ప్రభాతవార్తః**
మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలో రైలు కింద పడి నాగలక్ష్మమ్మ (65) అనే మహిళ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆదివారం గోపవరం గ్రామసమీపంలో ఈఘటన జరిగినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే రైల్వేపోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసి పోస్టమార్టం నిమిత్తం శవాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# ప్రజల భద్రతే లక్ష్యంగా.. పట్టణంలో కార్డెన్ సెర్చ్

**: చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు**
**: ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి**





**ఆత్మకూరు మే 10 ప్రభాతవార్త :**
జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి తెలిపారు ఆదివారం పట్టణంలోని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీస్, ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాలమేరకు తెల్లవారుజాము నుంచి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా అర్బన్ సీఐ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సరైన ధృవపత్రాలు లేని మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు అనుమానితులు, నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, అక్రమ మద్యం పాత గంజాయి నేరస్థులు, రౌడీషీటర్ల నివాసాలు పరిసర ప్రాంతాలలో సోదాలు విస్తృతంగా నిర్వహించారు అనంతరం ప్రజలకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై కొత్త చట్టాలు, సైబర్ క్రైమ్ నేరాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తెలిపారు అంతేకాకుండా, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుకోవడానికి టోల్‌ఫ్రీ నంబర్ల గురించి సమాచారం అందించబడింది; ప్రత్యేకంగా మహిళలను ఉద్దేశించి, బాల్య వివాహాలకు సంబంధించిన సమస్యల కోసం 1098కి, సైబర్ నేరాల కోసం 1930కి, మరియు అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 100 మరియు 112కి కాల్ చేయడం ద్వారా సహాయం పొందవచ్చని తెలియజేశారు ఈ దాడుల్లో ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా పల్లకీ ఉత్సవం..!



**శ్రీశైలం ప్రాజెక్టు మే 10, ప్రభాతవార్త :**
లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# నేడు ప్రజాసమస్యల పరిస్కార వేదిక

**నంద్యాల మే 10,ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ లోని పిజిఅర్‌యస్ హాల్లో ప్రజా సమస్యల పరిస్కారవేదిక నిర్వ హిస్తున్నట్లు కలెక్టరు రాజకుమారి ఒకప్రకటనలో తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృశ్యము ఈ కార్యక్రము ఉదయం 9.30కి ప్రారంబించి మాధ్యహ్నము 1గంటకు ముగిస్తున్నామని చెప్పారు. కావున జిల్లా అదికారులు 89.30నికి ఖచ్చితంగా హజరు కావాలని చెప్పారు. అలాగే ఈ గ్రీవెన్సు డివిజన్, నియోజక వర్గం, మండలాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తీవ్రమైన ఎండలకు ఇక్కడికి రావమడు కంటే అక్కడే వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు.

# అధికారిక వెబ్సైటు మాత్రమే భక్తులు వినియోగించుకోవాలి

**:ఈవో శ్రీనివాసరావు**

**శ్రీశైలం ప్రాజెక్టు, మే 10,ప్రభాతవార్త :**



శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు మరియు ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ప్రజలకు ఆయా పౌరసేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆయా పౌరసేవలను సమర్థ వంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందవ చ్చునని అన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదా యశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈవాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవ చ్చునని తెలియజేశారు. అదేవిధంగా వసతిని ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునేందుకు మరియు అన్ని ఆర్జితసేవా టికెట్లు, శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నిటికెట్లను ఆన్‌లైన్‌లో పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు.

# తెలుగు తమ్ముళ్ల రాజకీయంతో.. రోడ్డున పడనున్న మహిళ

**నంద్యాల మే10,ప్రభాతవార్తప్రతినిధి :**
మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని వరి కాళ్లమీద వారే నిలిబడితే ఈ దేశము ముందుకు సాగుతుందని ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ సకలంసవృద్ధిటాయని పురాణాలు నేటి రాయకీయ నాయకులతు చెబుతుంటారు. అలాంటి వాటిని నిదర్శణంగా నేటి మహిళలు అన్ని రంగాలో ముందుకు పోవాలని చూస్తుంటే ఇక్కడ మంత్రి కుమారుల పేర్లతో మహిళపై రాజకీయల నీడను చూపిస్తు అమెను అర్థికంగాదెబ్బ తీయాలనిఅమె నిర్మించుకున్న,దుణాంను ఎత్తి వేయాలని హుక్కు జారీ చేస్తున్న తెలుగు తమ్ముళ్ల ఉదంతము నెహ్రూరు నగరులో చోటు చేసుకుంటుంది. వారి చేస్తు క్రియలకు మంత్రి కుమారుల పేర్లు కూడా వాడుకుంటున్న వైనము ఇక్కడ జరుగుతోంది. వివరాలోకి వెళ్లితే గోస్పాడు మండలంలోని నెహ్రూరు నగరులోబ్రతుకు తెరువు కోసం రమణమ్మ అనే మహిళ తన కాళ్ల మీద తాను నిబడాలనే తలంపుతో గ్రామంలోనే చిన్న





దుఖాణం పెట్టుకుజీవిస్తునాన్నరు. ఇక్కడ నిత్యావసర సరుకుల దుఖాణం ఏర్పాటు చేసుకుని అందులో జిరాక్సు మిషన్ కూదా పెట్టుకుని జీవిస్తున్నారు. అయితే గ్రామంలో నలుగురు తెలుగు తమ్ముళ్ల అమెను ఎలాగైన దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతో దుఖాణం ఎత్తి వేయాలని మంత్రి కుమారులు చెప్పారని హుక్కుం జారీ చేశారు. అలాగే అక్కడ దుఖాణం ఎత్తి వేయించాలని అదికారులపై కూడా వత్తిడిచేస్తున్నారు. తాను చాలా కాలం నుండి ఈ చిన్న దుఖానం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నానని పాత్రికేయుల ముందు వాపోయారు. కొద్ది రోజులుగా మంత్రి ఫరూక్ కుమారుల పేర్లు చెబుతు దుఖానం ఎత్తి వేయాలని వత్తిడి చేస్తున్నారని వాపోయారు. మంత్రి తనకు న్యాయం చేయాలని కోరారు.

# పరుపుల దుఖాణదారునికి న్యాయం చేయిస్తాం

**: కొందరి అనందమునకు పేదవాడు బలి అయ్యాడు**

**నంద్యాల మే 10,ప్రభాతవార్త ప్రతినిధి :**
పరుపుల దుఖాణందారునికి న్యాయం చేస్తామని కొందరి అనందమునకు పేదవాడు బలి అయ్యాడని ఏకంగా 30లక్ష విలువైన పరుపులు కాలి బూడిద కావడము చాలా బాదాకరమని నంద్యాల మాజీ యంయల్ఎ భూమాబ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇటీవల పరీక్ష పలితాలో వెలువడటము జరిగింది. దీనితో కొందరి అనందము మరికొందరి జీవితాలు రోడ్డు పాలు చేశారని చెప్పారు. ఇందులకు ఉదాహఅన పరుపుల దుఖాణం కాలి బూడిద కావడము చాలా బాదాకరమని చెప్పారు. అదివారము పద్మావతి నగరులో ఇటీవల కాలి బూడి ద అయిన పరుపుల దుఖాణంను సందర్శించారు ఈపందర్బమగా బాదితుడు దూదేకుల దస్తగిరిని ఓదార్చారు. ఈ అగ్ని ప్రమాదములో రూ 20లక్షల నుండి 30లక్షల వరకు నష్టము జరగిందన్నారు. ఈ ప్రమాదములో పత్తి ఇతర సామగ్రిని కాలిబూడిద అయిందిబాదితునితో భహూమా మాట్లాడుతూ తాను అండగా ఉంటానని పార్టి తరుపున గాని లేదా ప్రభుత్వం తరుపున సహాయం అందించే ఏర్పాటు చేయిస్తానని అభయం ఇచ్చారు. ఈ దుఖానం సమీపములో ఒక ప్రవేటు కాలేజి మరియు ఒక హోటల్ వద్ద జరిగిన బారీ టపాసుల సంబరాలకారణంగనే ఈఅగ్ని ప్రమాదము సంభవించిందని అరోపించారు. ముందుగనే టుపాకాయలు కాల్చవద్దని వేడుకున్నప్పటికి పట్టించుకోలేదని నిప్పునవ్వలు దుఖాణంలో పడటముతో క్షణాల్లో మంటలు వ్యాపించాలయని వాపోయారు. వారి అనందం కోసం నా జీవితము బుగ్గిపాలైందని అంటూ బాదితుడు కన్నీటిపర్వంతము అయ్యాడు.



# ఏపీ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తాలీం ఏహునర్

**: మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి**
**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు మే 10 ప్రభాతవార్త :**
దేశ చరిత్రలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలులోకి తీసుకొచ్చిన తాలీంఏహునర్ (వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్) కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు ఆదివారం వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మైనార్టీల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం లో మైనారిటీ విద్యార్థులు విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం మూడు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన వెల్లడించారు. ప్రతిభావంతులైన ముస్లిం విద్యార్థులకు పూర్తిగా ఉచిత రెసిడెన్షియల్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటీ జేఈఈ, నీట్ మరియు ఎమ్సెట్ కోచింగ్ అందించే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. పేద ముస్లిం విద్యార్థులు కూడా డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్ లు కావాలి అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. పేద కుటుంబంలో వెలిగే విద్యా దీపం ఆ కుటుంబ భవిష్యత్తునే కాదు, సమాజ భవిష్యత్తును కూడా మార్చగలదు అని ఆయన పేర్కొన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనతో, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి మొహమ్మద్ ఫరూక్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్ ద్వారా పూర్తిగా మెరిట్ ఆధారంగా 250 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారని చెప్పారు. ఇందులో



బాలికలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడిందని చెప్పారు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది 12 మే 2026 మాత్రమేనని, అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.